
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 345 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 25-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## మధ్యాహ్నం లోపే..!

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** ఖైరతాబాద్ బడా గణపతి నిమజ్జన కార్యక్రమాలు చకచకా అవుతున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం లోపు నిమజ్జనం పూర్తి చేసేందుకు ఇటు ఉత్సవ కమిటీ, అటు పోలీసులు పనుల్లో వేగం పెంచారు. గణపతి కోసం వేసిన షెడ్డు పైనున్న రేకులను గురువారం తెల్లవారుజాము నుండే తీసివేశారు. రాత్రి 12.00 గంటల అనంతరం కళాశాల పూజ చేసి దాన్ని కదిలించిన అనంతరం చివరి పూజలు చేసి గణపతిని పెద్ద ట్రాలీ పైకి చేర్చారు. విగ్రహం కదలకుండా స్టీలు స్తంభాలతో వెల్డింగ్ పనులు పూర్తి చేసి ఉదయం 6 నుంచి 6.30 మధ్యన శోభాయాత్ర ప్రారంభిస్తామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో మధ్యాహ్నం 1 నుండి 1.30 లోపల నిమజ్జనం చేస్తామని చెప్పారు. ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనానికి ఖాకీలు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు.



పంజాగుట్ట ఏసీపీ మురళీకృష్ణ పర్యవేక్షణలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. మొత్తం 523 మంది అదనపు బలగాలను రంగంలోకి దించుతున్నారు. వీరికి తోడుగా మహిళా భద్రత కోసం షీటీమ్స్, పుషింగ్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు.

## సీఎం రేవంత్‌కు ఆర్యదాన్ ముహమ్మద్ అవార్డు

**- ఉత్తమ ప్రజాసేవకుడిగా ఎంపిక - నేడు కేరళంలో ప్రదానం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్–బెస్ట్ పబ్లిక్ సర్వెంట్–2026' అవార్డుకు ఎంపిక అయ్యారు. ఉత్తమ ప్రజాసేవకుడిగా గుర్తిం చి కేరళంకు చెందిన దిగ్గజ కాంగ్రెస్ నేత, దివంగత ఆర్యదాన్ ముహ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని అందజేస్తోంది.



ముహమ్మద్ నాలుగో వర్ధంతిని పురస్కరించుకుని కేరళంలోని నిలంబూర్‌లో శుక్రవారం అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రేవంత్‌రెడ్డి కేరళం వెళ్లారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో పురస్కారం కింద రూ.లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ.వేణుగోపాల్ పాల్గొనున్నారు. తెలంగాణలో రైతులు, వెనుబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, దూరదృష్టిగల నాయకత్వానికిగానూఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు ఫౌండేషన్ వర్కింగ్ ఛైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు. కాగా, దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ కేరళం కాంగటస్రలో సీనియర్ నాయకుడు. 8సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడంతోపాటునాలుగు సార్లు మంత్రిగా సేవలు అందించారు.

## హ్యాపీగా.. జాలీగా..!

**- మళ్లీ ఆకట్టుకోనున్న డబుల్ డెక్కర్ బస్సులు - 27 నుంచి అందుబాటులోకి! - మరోవైపు 2 ఓపెన్‌టాప్ బస్సుల కోసం పర్యాటక శాఖ టెండర్లు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్ నేషన్):** హైదరాబాద్ నగర పర్యాటకం త్వరలో కొత్త పుంత లు తొక్కనుంది. ఇప్పటివరకు సొంత వాహనాలు, ఆటోలు,



క్యాబ్‌ల్లో సిటీ టూరిజాన్ని తిలకించిన సందర్శకులు మరికొద్ది రోజుల్లో పర్యాటకశాఖ బస్సుల్లో పర్యటించే అవకాశం లభించనుంది. ఈ మేరకు తెలంగాణ టూరిజం డెవలప్?మెంట్ కార్పొరేషన్ ఓపెన్‌టాప్ బస్సులను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుండడం ఆసక్తికరంగా మారింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం పర్యాటకానికి పెట్టింది పేరు అని చెప్పడంలో ఎలాంటి సందేహమూ లేదు. నిజాం రాజుల పాలనలో ఇక్కడ నిర్మితమైన కట్టడాలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చార్మినార్, గోల్కొండ ప్రదేశాల తోపాటు ఆహ్లాదకరమైన పార్కులు, ఆధ్యాత్మిక ఆలయాలు, స్థలాలు, హుస్సేన్‌సాగర్ బోటింగ్ ప్రతి ఒక్కరినీ కట్టిపడేస్తుంటాయి. అయితే ఆయా ప్రదేశాలకు ఒకే వాహనంలో వెళ్లి వచ్చే అవకాశం లేకపోవడంతో చాలామంది కొన్ని చోట్లకే వెళ్తున్నారు.

## ఏపీ బ్రాండ్ పెరగాలి

**- ఎంఎస్‌ఎంఈలకు ప్రాధాన్యమిచ్చేలాఐదు ప్రాంతాల్లో 5 కాన్ఫరెన్స్‌లు - ప్రాజెక్టులకు ఎంవోయూలు ఇక్కడే - 'స్టార్టప్' పెట్టుబడులకు 'షార్క్‌ట్యాంక్': సీఎం చంద్రబాబు - భాగస్వామ్య సదస్సు-2026 సన్నాహకాలపై సమీక్ష**




**అమరావతి, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం ఎంవోయూల కోసం కాకుండా.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తి నింపేలా, ఏపీ బ్రాండింగ్ మరింత పెరిగేలా నిర్వహించాలని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరిగే ఈ సదస్సుకు సన్నాహకంగా రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో 5 రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, అనంతపురం, తిరుపతిలో వీటిని నిర్వహించి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని, ప్రాజెక్టులకు ఎంవోయూలు జరగాలని దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాంతాల ప్రత్యేకతలు, పెట్టుబడి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని చర్చలు నిర్వహించాలన్నారు. విశాఖపట్నంలో నవంబరు 12, 13 తేదీల్లో నిర్వహించనున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు–2026 సన్నాహకాలపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడం, గతంలో కుదిరిన ఎంవోయూలను కన్వర్ట్ చేయడం, ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టులను గ్రౌండ్ చేయడం, రీజినల్ కాన్ఫరెన్స్‌ల ద్వారా కొత్త పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. ప్రతి రీజినల్ కాన్ఫరెన్స్‌లో ఎంఎస్ఎంఈ షోకేస్ పేరుతో ప్రోత్సాహం అందించాలని సీఎం సూచించారు. అలాగే స్టార్టప్‌లకు పెట్టుబడులు పెట్టేవారి కోసం వినూత్నంగా షార్క్‌ట్యాంక్ అనే విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌లను రీజినల్ కాన్ఫరెన్స్‌లకు అనుసంధానం చేయాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులు స్టార్టప్ ఆలోచనలు చేసేలా రీజినల్ సదస్సులు ఉండాలని.. ఏడో తరగతి నుంచే పిల్లలకు ప్రేరణ ఇచ్చేలా ఎంట్రప్రెన్యూరిషిపకు సంబంధించి పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలన్నారు. 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లోనూ నిర్వహిస్తే మరింతగా పెట్టుబడులను ఆకర్షించవచ్చని చెప్పారు. భాగస్వామ్య సదస్సుకు ముందే.. మరో 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన జరిగేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. అక్టోబరు చివరి నాటికి పెట్టుబడి ప్రతిపాదనల్లో 80 శాతం కన్వర్ట్ చేయాలని.. వాటిలో 75 శాతం గ్రౌండింగ్ చేసే లక్ష్యంతో శాఖలు పనిచేయాలని సీఎం నిర్దేశించారు.

వచ్చేనెల7 నుంచి 26 తేదీ వరకు రీజినల్ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తారు. విశాఖలో 7న ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ–ఫిన్‌టెక్, సెమీకండక్టర్స్, జీసీసీ, ఫార్మా, మెడ్‌టెక్‌పై ఫోకస్ చేస్తూ కాన్ఫరెన్స్ జరుగుతుంది. 12న కాకినాడలో (మారిటైమ్, షిప్ బిల్డింగ్, కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా, ఆక్వా ఎక్స్‌పోర్ట్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలు).. 16న గుంటూరులో (పరిపాలన, రాజధాని ప్రాంత అభివృద్ధి, అర్బన్ ఇన్‌ఫ్రా, క్వాంటమ్ వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్).. 23న అనంతపురంలో (ఏరో స్పేస్, రక్షణ, ఆటోమోటివ్, సహజ వ్యవసాయం, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం).. 26న తిరుపతిలో (పర్యాటకం, ఆతిథ్యం, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్, సెమీకండక్టర్, అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, ఆటోమోటివ్, స్పేస్, ఫుట్‌వేర్ రంగాలు) కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.

9948222240

# గచ్చిబౌలిలో బటర్‌ఫ్లై హాస్పిటల్స్ నూతన ఆసుపత్రి ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** మహిళలు, చిన్నారులకు సమగ్ర వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో బటర్‌ఫ్లై హాస్పిటల్స్ గచ్చిబౌలిలో నూతన అత్యాధునిక ఆసుపత్రిని తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కారా వేణుగోపాల్ రావు, సినీనటి, నిర్మాత, దర్శకురాలు





మంజుల ఘట్టమనేని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

బటర్‌ఫ్లై హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వసంత్ కుమార్ చకిలం మాట్లాడుతూ మహిళలు, చిన్నారులకు అవసరమైన వైద్య సేవలను ఒకే చోట అందించడమే లక్ష్యంగా నూతన ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు ఆధునిక వైద్య నైపుణ్యం, నాణ్యమైన చికిత్స, అందుబాటులో ఉండే వైద్య సేవలను సమన్వయం చేస్తూ కుటుంబాలకు ప్రత్యేక వైద్య సేవలను చేరువ చేయడమే తమ ఉద్దేశమన్నారు.

### ఉచిత వైద్య సంప్రదింపుల డ్రైవ్

ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత వైద్య సంప్రదింపుల డ్రైవ్ నిర్వహించనున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. మహిళలు, చిన్నారులు, గర్భనిలకు దంపతులు అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల నుంచి వైద్య సలహాలు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. నూతన ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య మౌలిక వసతులతో పాటు అధునాతన నిర్ధారణ, చికిత్స సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రసూతి వైద్యం, గైనకాలజీ, పీడియాట్రిక్స్, నియోనాటాలజీతో పాటు మహిళలు, చిన్నారులకు సంబంధించిన ఇతర ప్రత్యేక వైద్య విభాగాల్లో సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పేషెంట్ భద్రత, నైతిక వైద్య విధానాలు, మానవీయ దృక్పథంతో కూడిన వైద్య సేవలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గచ్చిబౌలి, పరిసర ప్రాంతాల కుటుంబాలకు నాణ్యమైన మహిళా, శిశు వైద్య సేవలను మరింత చేరువ చేయడమే తమ లక్ష్యమని బటర్‌ఫ్లై హాస్పిటల్స్ వెల్లడించింది.

# ఎస్ ఎన్ డి పి పనులపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

## నల్లగండ్ల, పటేల్ చెరువు వద్ద పనుల పురోగతిపై సమీక్షించిన సీఎంసీ కమిషనర్

**సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ నల్లగండ్ల చెరువు మరియు పటేల్ చెరువు వద్ద కొనసాగుతున్న ఎస్ఎన్ డి పి పనులను ఉదయం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్, చీఫ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని కమిషనర్ సమీక్షించారు. పనుల అమలులో ఎదురవుతున్న మిస్సింగ్



లింకులు, కల్వర్టులు, భూసేకరణ మరియు ఇతర క్షేత్రస్థాయి అవసరాలకు సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించారు. ఆయా ప్రాంతాల్లో పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలపై సమీక్ష నిర్వహించారు. పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన అదనపు అవసరాలకు అనుగుణంగా అదనపు బడ్జెట్ ప్రతిపాదనలను కూడా తదనుగుణంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కొనసాగుతున్న ఎస్ఎన్డిపి పనుల అమలులో అన్ని సంబంధిత బృందాలు సమన్వయంతో పనిచేస్తూ, పెండింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించి పనుల్లో సకాలంలో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు అందజేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్

**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో సీఎంఆర్ చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన ఏబీవీ పురం నివాసి లక్ష్మి, భర్త కిషోర్ కి రూ.43,000/- విలువైన సీఎంఆర్ చెక్కును టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ



ఇన్‌చార్జ్ బండి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, మస్తాన్ రెడ్డి, రంగా మోహన్,వాసు తదితరులు పాల్గొన్నారు.

# రైజ్ 2026లో తదుపరి తరం లైఫ్ సైన్సెస్ మరియు హెల్త్‌టెక్ GCC కోసం హెల్త్‌ఆర్క్ అజెండాను నిర్దేశించింది



**లైఫ్ సైన్సెస్ & హెల్త్‌కేర్ CCCలకు భారతదేశాన్ని ఒక వ్యూహాత్మక కేంద్రంగా పరిగణిస్తూ, గౌరవనీయ మంత్రి డి. శ్రీధర్ బాబు హెల్త్‌ఆర్క్ యొక్క నూతన థాట్ లీడర్‌షిప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రపంచ హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్ కంపెనీల నాయకులు డెలివరీ సెంటర్ల నుండి అధిక విలువ సామర్థ్యం మరియు ఆవిష్కరణల కేంద్రాల వైపు జరుగుతున్న మార్పుపై చర్చించారు.**



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** ప్రత్యేక మైన మరియు విశిష్టమైన GCCలను నిర్మించడంలో నైపుణ్యం కలిగిన ఆరోగ్య సంరక్షణ మరియు జీవశాస్త్రాల వ్యూహం మరియు సామర్థ్య నిర్మాణ సంస్థ అయిన హెల్త్‌ఆర్క్, భారతదేశం అధిక-విలువైన ఆరోగ్య సంరక్షణ మరియు జీవశాస్త్ర సామర్థ్యాలకు ప్రపంచ కేంద్రంగా ఎలా మారగలదనే దానిపై ప్రధాన దృష్టి సారించి, హైదరాబాద్‌లో జరిగిన రైజ్ హెల్త్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2026లో ప్రపంచ ఫార్మాస్యూటికల్, మెడ్‌టెక్, ఆరోగ్య సంరక్షణ మరియు టెక్నాలజీ కంపెనీల సీనియర్ నాయకులను ఒకచోట చేర్చింది.

రైజ్ (RISE) సదస్సులో ఒక ముఖ్యమైన ఘట్టం ఏమిటంటే, తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్ ఒ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు ఒ వాణిజ్యం, మరియు శాసన వ్యవహారాల గౌరవనీయ మంత్రి శ్రీ డి. శ్రీధర్ బాబు గారు 'అన్‌లాకింగ్ ఇండియా యాజ్ ది స్ట్రాటజిక్ హబ్ ఫర్ లైఫ్ సైన్సెస్ & హెల్త్‌కేర్ జీసీసీస్' అనే పేరుతో హెల్త్‌ఆర్క్ వారి కొత్త ప్రచురణను ఆవిష్కరించడం.

ఇది నోవో నార్డిస్క్, రోష్, ఒపెల్లా మరియు ఇతర ప్రపంచ సంస్థలతో సంబంధం ఉన్న పరిశ్రమ నాయకుల దృక్కోణాలు మరియు అనుభవాలను, అలాగే ఆరోగ్య సంరక్షణ మరియు జీవశాస్త్ర కంపెనీలతో పనిచేసిన హెల్త్‌ఆర్క్ యొక్క సొంత అనుభవాన్ని కూడా ఒకచోట చేర్చుతుంది. ఈ నాయకుల కీలక ప్రకటనలు అనుబంధంగా జతచేయబడ్డాయి. భారతదేశపు గల్ఫ్ సహకార మండలి (GCC) అవకాశం పరిమాణాన్ని దాటి విస్తరిస్తోంది.

రైజ్ 2026 నుండి వెలువడిన ప్రధాన ఇతివృత్తం ఏమిటంటే, భారతదేశం యొక్క గల్ఫ్ సహకార మండలి (GCC) ప్రయాణంలో తదుపరి దశ కేవలం భారతదేశంలో ఉపాధి పొందిన వ్యక్తుల సంఖ్య లేదా తరలించబడిన కార్యకలాపాల సంఖ్య ద్వారా మాత్రమే కాకుండా, ఇక్కడ నిర్వహించబడే పని యొక్క విలువ, సంక్లిష్టత మరియు ప్రపంచవ్యాప్త యాజమాన్యం ద్వారా కూడా నిర్వచించబడుతుంది.

ఈ సదస్సులో భాగంగా సెప్టెంబర్ 22-23 తేదీలలో రెండు రోజుల వర్చువల్ కార్యక్రమం, ఆ తర్వాత సెప్టెంబర్ 24న హైదరాబాద్‌లో ప్రత్యక్ష సదస్సు జరిగాయి. ఈ మూడు రోజుల పాటు జరిగిన రైజ్ 2026 సదస్సులో నోవో నార్డిస్క్, కేర్లాన్ గ్లోబల్ సొల్యూషన్స్, ఒపెల్లా, థర్మో ఫిషర్ సైంటిఫిక్, రోష్, డెలాయిట్, బాష్, మెడ్‌ట్రానిక్, శాండోజ్, అబేస్‌కేర్, బయోస్టేట్, క్రిస్పర్ బిట్స్, మెడ్‌జీనోమ్ వంటి సంస్థల ప్రతినిధులు ప్రసంగించారు. ప్రత్యేక సామర్థ్యాలు, ఆర్‌డడి వృద్ధి నుండి సంక్లిష్టమైన ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ఏఐ, అనలిటిక్స్, ఇంజనీరింగ్, జీనోమిక్స్, బయోటెక్నాలజీల వినియోగం పెరగడం వరకు, ప్రపంచ ఆరోగ్య సంరక్షణ, జీవశాస్త్ర రంగాలలో భారతదేశ పాత్ర ఎలా మారుతోందనే అంశంపై వారు తమ అంతర్దృష్టులను పంచుకున్నారు.

సభికులను ఉద్దేశించి మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ పాత్ర గణనీయంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, రైజ్ 2026 ఆరోగ్య సంరక్షణ, జీవశాస్త్రాలు, సాంకేతికత, సీసీసీలు, పరిశోధన మరియు ఆవిష్కరణ రంగాలకు చెందిన కీలక నాయకులను ఒకచోట చేర్చుతుంది. ఈ కార్యక్రమంపై వ్యాఖ్యానిస్తూ, హెల్త్‌ఆర్క్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయిన డాక్టర్ పూరవ్ గాంధీ ఇలా అన్నారు: "జీసీసీల గురించిన చర్చ మారుతోంది. హెల్త్‌ఆర్క్ సహ-వ్యవస్థాపకుడు మరియు అధ్యక్షుడు సుదీప్ కృష్ణ ఇలా అన్నారు: "విజయవంతమైన GCCని నిర్మించడానికి ప్రతిభావంతుల లభ్యత కంటే చాలా ఎక్కువ అవసరం. కంపెనీలకు సరైన డొమైన్ సామర్థ్యాలు, నాయకత్వం, ఆపరేటింగ్ మోడల్ మరియు వారి ప్రపంచ సంస్థతో అనుసంధానం అవసరం. వ్యూహం మరియు సామర్థ్య రూపకల్పన నుండి మొదలుకొని, క్షేత్రస్థాయిలో బృందాలను నిర్మించడం మరియు విస్తరించడం వరకు సాగే ఈ ప్రయాణంలో కంపెనీలకు మార్గనిర్దేశం చేయడమే హెల్త్‌ఆర్క్ యొక్క ప్రధాన లక్ష్యం." "ప్రపంచ సంస్థలలో భారతదేశ పాత్ర సాంప్రదాయ డెలివరీకి మించి బాగా అభివృద్ధి చెందుతోంది. "భారతదేశం యొక్క గల్ఫ్ సహకార మండలి (GCC) ప్రయాణం కేవలం పరిమాణాన్ని దాటి చాలా ముందుకు సాగింది. విలక్షణమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడం, సంక్లిష్టమైన ప్రపంచ ప్రాధాన్యతల బాధ్యతను స్వీకరించడం మరియు సంస్థ అంతటా విస్తరించగల విలువను సృష్టించడం అనేవి అంతకంతకూ ముఖ్యమవుతున్నాయి." – నిలయ్ శాస్త్రి, జనరల్ మేనేజర్, రోష్ సర్వీసెస్ అండ్ సొల్యూషన్స్, ఇండియా.

"భారతదేశపు లైఫ్ సైన్సెస్ మరియు కన్స్యూమర్ హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్ ఒక ఉత్తేజకరమైన కొత్త దశలోకి ప్రవేశిస్తోంది. దీనికి పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ, యువ శ్రామిక శక్తి మరియు ఇంజనీరింగ్, వైద్యం, టెక్నాలజీ రంగాలలో ప్రతిభను అందిస్తున్న బలమైన విద్యా వ్యవస్థ మద్దతు ఇస్తున్నాయి. ప్రతిభ, కొత్త పని విధానాలు మరియు బలమైన ప్రపంచ భాగస్వామ్యాల కలయిక, భారతదేశపు GCCలు కార్యాచరణ స్థాయి నుండి మరింత గొప్ప ప్రపంచ ప్రభావాన్ని చూపే స్థాయికి ఎదగడానికి సహాయపడగలవు." – చందనీ పాల్‌షెట్కర్, గ్లోబల్ హెడ్ ఆఫ్ GCC స్ట్రాటజీ & సర్వీసెస్, ఒపెల్లా. "సాంకేతిక పురోగతులు, మారుతున్న రోగి అంచనాలు మరియు మరింత అందుబాటులో ఉండే, సమగ్రమైన సంరక్షణ కోసం పెరుగుతున్న అవసరం కారణంగా భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ఒక కీలక దశలోకి ప్రవేశిస్తోంది". మూడు రోజుల పాటు జరిగిన రైజ్ 2026 సదస్సులో, ప్రభుత్వం, ఆరోగ్య సంరక్షణ, జీవశాస్త్రాలు, సాంకేతికత, పరిశోధన మరియు విద్యా రంగాల నుండి వివిధ దృక్కోణాలను ఒకే ప్రశ్న చుట్టూ చేర్చారు: శాస్త్రీయ మరియు సాంకేతిక మార్పుల యొక్క అసాధారణ వేగాన్ని మనం అర్థవంతమైన, విస్తరించదగిన ప్రభావంగా ఎలా మార్చగలం.

# AIKMS ఎమ్మిగనూరు నూతన కమిటీ ఎన్నిక

**ఎమ్మిగనూరు,సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** ఎమ్మిగనూరు పట్టణంలోని IFTU కార్యాలయంలో అఖిల భారత రైతు కూలి సంఘం (AIKMS) ఎమ్మిగనూరు నూతన కమిటీ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి AIKMS జిల్లా నాయకులు ఎల్లప్ప అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సత్యన్న ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎం. సత్యన్న మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ కూలీలకు పని, కనీస వేతనాలు అమలు చేయాలని, రైతు కూలీలకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచాలని అన్నారు. సమావేశంలో రైతు కూలీల సమస్యలపై పోరాటాలను బలోపేతం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేయాలని, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టాలని పలు తీర్మానాలు చేశారు.



**AIKMS ఎమ్మిగనూరు నూతన కమిటీ:**

గౌరవ అధ్యక్షులు: పెద్దా రెడ్డి, అధ్యక్షులు: ఎం. నరసింహులు, ప్రధాన కార్యదర్శి: రామచంద్ర, ఉపాధ్యక్షులు: రహీం బాష, ఆంజనేయులు, సహాయ కార్యదర్శులు: వీరేష్, చిన్న నరసింహులు, కోశాధికారి: జయరాజు, కమిటీ సభ్యులు: గుడికల్ శీను, సంజన్న, ఎస్. రాజు, బాబు, రాఘవేంద్ర, బాలు. నూతన కమిటీ రైతు కూలీల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ, వారి హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సమావేశం నిర్ణయించింది.

# కాకతీయ కాలనీలో అంబరాన్ని అంటిన గణేష్ నవరాత్రి వేడుకలు

## జూనియర్ నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు

**హైదరాబాద్ /సెప్టెంబర్ 24/వన్ నేషన్ :** వినాయక చవితి వేడుకలంటేనే ప్రతి ఇంటా సందడి, ప్రతి వీధిలో పండగ వాతావరణం. అచ్చం అలాంటి అద్భుతమైన వాతావరణమే ఎల్.బి. నగర్, కాకతీయ కాలనీలోని రోడ్ నంబర్ 4ఎ లో కనిపించింది. జూనియర్ నవదుర్గ యూత్ అసోసియే షన్ ఆధ్వర్యంలో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు కాలనీ ప్రజలందరినీ ఒక్క తాటిపైకి తెచ్చి, అంగరంగ వైభవంగా ముగిశాయి.




### నవశక్తులతో తొమ్మిది రోజుల పూజా వైభవం:

తొమ్మిది రోజుల పాటు సాగిన ఈ వేడుకల్లో ప్రతి రోజూ ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. వినాయక ఆగమనం మొదలుకుని ప్రతిష్టాపన వరకు ప్రతి ఘడియా పండుగ వాతావ రణంలో సాగింది. అమ్మ వార్లకు ప్రీతికరమైన కుంకు మార్చన, పుష్పార్చనలతో పాటు, కాలనీలో సిరులు కురిపించాలని సంకల్పిస్తూ నిర్వహించిన హోమం, వినాయకుడికి ప్రత్యేకంగా జరిపిన అభిషేకాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రతి రోజూ క్రమం తప్పకుండా నిర్వహించిన నిత్య పూజలు కాలనీ అంతటా ఆధ్యాత్మిక సుగంధాలను వెదజల్లాయి. పూజా కార్యక్రమాలతో పాటు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ ఈ ఉత్సవాలకే తలమానికంగా నిలిచింది. కులమతాలకు, వయసుల కు అతీతంగా అందరూ కూర్చుని ప్రసాదం స్వీకరిం చడం ఈ వేడుకల ప్రత్యేకత.

### చిన్నాపెద్ద అంతా ఒకే కుటుంబంలా..:

ఈ పండుగలో కాకతీయ కాలనీ వాసులు చూపిన ఐక్యత ఎంతో స్ఫూర్తిదాయ కం. పిల్లలు కేరింతలు కొడు తూ, యువకులు ఉత్సాహంగా పాల్గొంటూ, పెద్దలు, వృద్ధులు ఆశీర్వా దాలు అందిస్తూ అందరూ కలిసికట్టుగా గణేశుని పూజల్లో భాగస్వాములయ్యారు. భక్తిభావంతో తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రుల య్యారు.

### యువసేన ఘనత:

ఈ తొమ్మిది రోజుల పండుగ విజయవంతం వెనుక జూనియర్ నవదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యుల శ్రమ ఎంతో ఉంది. అభిషేక్, కోవిద్, జగన్, వంశీ రెడ్డి, సాయినాథ్, కార్తీక్, సాయి కుమార్, చిన్ను, మిన్ను, సాత్విక్ రెడ్డి, హిమాన్షు, సుశీల్, దినేష్ రెడ్డి తదితరులు ప్రతి క్షణం ఉండి, ఏ లోటుపాటూ రాకుండా ఏర్పాట్లను భుజాన వేసుకుని నడిపించారు. వారి సమన్వయం, అంకితభావం కాలనీవాసుల ప్రశంసలను అందుకున్నా యి. “ఈ ఏడాది మా కాలనీలో గణేష్ ఉత్సవాలు ఇంత అద్భుతంగా జరగడానికి అందరి సహకారమే కారణం. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు మన కాలనీ ప్రజలందరిపై ఎప్పుడూ ఉండాలి” అని యూత్ అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** శ్రీ గణేష్ లడ్డూ వేలంలో మా కుమారుడు కె. బసవంత్ రూ. 90,000/- (బరువు 13 కిలోలు) ధరకు లడ్డూను దక్కించుకున్నారు.

చిరునామా: పాత నివాసం,
రెడ్డి బస్తీ, సైదాబాద్.
కె. జగదీశ్వర్ & కుటుంబం.

# ఘనంగా కూకట్ పల్లి ప్రకాష్ నగర్ గణపతి నిమజ్జనం

## నిమర్జనానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కూకట్పల్లి డి ఐ శేఖర్ రెడ్డి

**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** కూకట్పల్లి ప్రకాష్ నగర్ లో విజ్ఞరాజా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో వెలసిన బొజ్జ గణపయ్యను తొమ్మిది రోజులు నవరాత్రుతీ పూజలు చేసి పదవరోజు రాత్రి ఘనంగా కూకట్పల్లి ఐడియల్ చెరువులో నిమజ్జనం చేశారు... బ్యాండు మేళాలతో డప్పులతో ఊరేగింపు బ్రహ్మాండంగా సాగిందని కమిటీ సభ్యులు తెలిపారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేగురి మహేందర్, నా రన్ రాజు, నరేందర్, శేఖర్, శ్యామ్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల రమేష్, బొట్టు రాజు, బచ్చుల రవి, యువరాజ్, శివ తదితరులు పాల్గొన్నారు.



# రూ.15 లక్షల పదివేల రూపాయలకు గణనాథుని లడ్డు వేలం

## మైస్పేస్-2లో గణనాథుడి లడ్డూను కైవసం చేసుకున్న సంధ్యా వెంకట రెడ్డి

**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** బాచుపల్లిలోని మైస్పేస్-2లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుడి లడ్డూ వేలం పాట ఉత్సాహంగా జరిగింది. భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ వేలం పాటలో సంధ్యా వెంకట రెడ్డి రూ.15 లక్షల 10 వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. వేలం పాటలో భక్తులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొనగా, అత్యధిక ధరకు లడ్డూను దక్కించుకున్న సంధ్యా వెంకట రెడ్డికి నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.



# వినాయక మహాగణపతుల విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

**కూకట్‌పల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గురువారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మరియు కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మహాగణపతుల విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ 9వ ఫేజ్, కేపీహెచ్‌బీ 4వ ఫేజ్, కేపీహెచ్‌బీ వెంచర్-2, గాయత్రి నగర్ డివిజన్‌లోని వివేకానంద కాలనీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మహాగణపతులను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజలందరిలో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా బండి రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# శారదా నెరెల్లకు డాక్టర్ పోలిపాక జీవన్‌జ్యోతి శుభాకాంక్షలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేసిన శారదా నెరెల్లను టీపీసీసీ ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోలిపాక జీవన్‌జ్యోతి కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధ భవన్‌లోని శారదా నెరెల్ల ఛాంబర్‌లో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. మహిళల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు మరింత కృషి చేస్తూ, మహిళలకు మెరుగైన సేవలు అందించాలని జీవన్‌జ్యోతి ఆకాంక్షించారు. అదే విధంగా ప్రభుత్వానికి అనుసంధానంగా మహిళా సంక్షేమం, సాధికారత కోసం సమర్థవంతంగా పనిచేయాలని శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని డాక్టర్ పోలిపాక జీవన్‌జ్యోతి ఆకాంక్షించారు.



# మేడిపల్లిలో డీజే నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు

## నమోదు పరికరాలు స్వాధీనం






**మేడిపల్లి/సెప్టెంబర్ 24/వన్ నేషన్ :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమ తులు లేకుండా నిబంధనల కు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్ నిర్వహిస్తున్న వ్యక్తి పై పోలీసులు కేసు నమోదు చేశారు. సెప్టెంబర్ 23, 2026 రాత్రి సుమారు 9:00 గంట ల సమయంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పీ అండ్ టీ కాలనీలో పోలీసు లు గస్తీ నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కమ్మన్ రోడ్డులో అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్ నిర్వహిస్తున్న ట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసు లు, డీజే నిర్వహణకు సంబంధించిన అనుమతి పత్రాల గురించి నిర్వాహకు డిని విచారించారు. అనుమ తి లేకుండా డీజే నిర్వహిస్తు న్న వ్యక్తిని ప్రవీణ్ కుమార్ (తండ్రి పేరు: విశ్వనాథ్, వయస్సు: 34 సంవత్సరా లు) గా గుర్తించారు. సదరు వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో పాటు, స్థానిక ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించాడు. ఈ ఘటనపై మేడిపల్లి పోలీసులు స్పందించి కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న డీజే యాంప్లిఫైయర్ మరి యు ఇతర ధ్వని పరికరాల ను స్వాధీనం చేసుకుని, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగింద ని మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# గణనాథుడి నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహిద్దాం

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్, సెప్టెంబర్ 24:** భక్తి,భద్రత,బాధ్యతతో గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సరూర్‌నగర్ కట్ట వద్ద జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి కొనసాగుతున్న ఏర్పాట్ల పనులను సుధీర్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు,ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్,తాగునీరు,విద్యుత్,పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిమజ్జన ప్రక్రియ సజావుగా,ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గణనాథుడి నిమజ్జనానికి వచ్చే భక్తులు అధికారులకు సహకరిస్తూ భక్తి,భద్రత,బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్,ఈ.ఈ.కార్తీక్ భారస నాయకులు గండికోట శ్రీనాథ్,కోమల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో

# 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్‌లోని ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, ఇతర సదుపాయాల కోసం ప్రతిపాదనలు అందిస్తే, అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలల అభివృద్ధికి కూడా తగిన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మొక్కను నాటి నీరు పోశారు. కళాశాల డైరెక్టర్ సమర్పించిన పలు అభివృద్ధి అవసరాలు, డిమాండ్లపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, ప్రభుత్వ స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డైరెక్టర్ నస్రత్ ఖాన్, డాక్టర్ బర్మేష్ నాయక్, ఆయుష్ పరిపాలనాధికారి శివరామ్, అదనపు డైరెక్టర్ డాక్టర్ వసంతరావు, కాంగ్రెస్ నాయకులు శంకర్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్పేట్ మహాగణపతిని దర్శించుకున్న గట్టు మహిపాల్ దంపతులు:



**బడంగ్పేట్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** బడంగ్పేట్ గణనాథుడిని మహేశ్వరం నియోజకవర్గం గట్టు మహిపాల్ దంపతులు గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆ మహా గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కమిటీ నిర్వాహకులు గట్టు మహిపాల్ దంపతులకు కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 26 నుంచి అక్టోబర్ 4 వరకు అవర్ సేక్రెడ్ ప్లేస్ పూంపుహార్

# "మెగా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్‌పో"

**- తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (వన్‌నేషన్):** తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ సరోజినీదేవి రోడ్ లోని అవర్ సేక్రెడ్ ప్లేస్ (హిమాలయ వరల్డ్ పక్కన) పూంపుహార్ పేరుతో "మెగా హ్యాండీ క్రాఫ్ట్ ఎక్స్‌పో" ప్రారంభం కానుంది.

ఈ ఎక్స్‌పో ఈ నెల 26 నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు జరుగుతుందని తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (పూంపుహార్) అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో తమిళనాడు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన నైపుణ్యం కలిగిన కళాకారులు తయారు చేసిన అనేక రకాల అద్భుతమైన హస్తకళా ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శన ద్వారా తమిళనాడు వైవిధ్యమైన సాంప్రదాయ హస్తకళా వారస త్వాన్ని ప్రజలకు పరిచయం చేయడం జరుగుతుందని వివరించారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ అయిన తమిళనాడు హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ "పూంపుహార్" పేరుతో ఏర్పాటు చేయనున్న ఈ ప్రదర్శనలో కాంస్య విగ్రహాలు, ఇత్తడి సంప్రదాయ దీపాలు, తంజావూరు చిత్రాలు, తంజావూరు ఆర్ట్ ప్లేట్లు, పేపియర్-మాచే బొమ్మలు, చెక్క శిల్పాలు, రాతి శిల్పాలు, ఇత్తడి కళాఖండాలు, మట్టి , టెర్రకోట ఉత్పత్తులు, చెరకు/కేన్ ఫర్నిచర్, అరటి నార ఉత్పత్తులు, జనపనార (జ్యూట్) ఉత్పత్తులు, తాటి ఆకుల ఉత్పత్తులు, ఫ్యాషన్ ఆభరణాలు, ధూప ద్రవ్యాలు, సుగంధ ద్రవ్యాలు, చేతితో తయారు చేసిన వస్త్రాలు , చేనేత ఉత్పత్తులు, తదితర అనేక సాంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తమిళనాడు హస్తకళల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ అసిస్టెంట్ మేనేజర్ (సేల్స్) సి. గోపికన్నన్ వివరించారు.



# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి /సెప్టెంబర్ 24/వన్ నేషన్ :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో వినాయక నిమజ్జన వేడుకలు ఘనం గా జరిగాయి. ఈ లక్ష్మీ నగర్ కాలనీ, గ్రీన్ సిటీ కాలనీ, భీమ్ రెడ్డి నగర్, ఐఐసిటి కాలనీలలో జరిగిన వినాయక నవరాత్రి ఉత్స వాలలో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని విఘ్నేశ్వ రునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అదేవిధంగా పలు కాలనీల లో లడ్డూ వేలం పాటలో గెలుపొందిన వారికి తన చేతుల మీదుగా మహా గణపతి లడ్డు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్ర మంలో పలువురు రాజకీ య ప్రముఖులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**